వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో బుధవారం వినాయక చవితి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాడ వాడలా వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా వాట్సప్ ద్వారా 'సాక్షి' సెల్ఫీ ఫొటోలను ఆహ్వానించగా పలువురు పాఠకులు తమ ఫొటోలను పంపించారు. –సాక్షి నెట్‌వర్క్


సూర్యాపేట అర్బన్ : మున్సిపాలిటీ ఆవరణలో గణపతికి పూజలు..


తిరుమలగిరిలో పూజలు చేస్తున్న భక్తులు


సామ శ్రీనిజ, సూర్యాపేట


రాధ, వెంకటేశ్వరరావు, సూర్యాపేట


ఉల్లెందుల తన్వి, పిల్లలమర్రి


ప్రజ్ఞాన్, నైనిక, సూర్యాపేట


శ్రీ జై కార్తికేయ, సూర్యాపేట


రాపర్తి కృష్ణ, సూర్యాపేట


భూపతి శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట


విహ, సూర్యాపేట


నిహ, సూర్యాపేట


మనస్విత, ఇందుశ్రీ, అర్వపల్లి


నవ్య, సూర్యాపేట


నూతనకల్‌లో..


తుమ్మ సత్యనారాయణ, వెలుగుపల్లి


నాగారంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


అర్వపల్లి : పూజల్లో పాల్గొన్న సీఐ, ఎస్‌ఐ


పెన్‌పహాడ్ : పూజలు చేస్తున్న రూరల్ సీఐ


తుంగతుర్తి : కొత్తగూడెంలో పూజలు..


నాగారం : ఫణిగిరిలో..


మద్దిరాల : కుక్కడంలో..


పెన్‌పహాడ్ : ధర్మాపురంలో..


చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..


నూతనకల్‌లో పూజలు..

క్లుప్తంగా

పేదల సంక్షేమమే ధ్యేయం


ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న సర్వోత్తమ్ రెడ్డి, వేణారెడ్డి

చివ్వెంల : పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం చివ్వెంల మండలం ఐలాపురం, అంగోత్ తండా, గుర్ర తండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, ఎలిమినేటి అభినయ్, వెన్న మధుకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, సామా బాలిరెడ్డి, మాజీ సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీనివాస్, బోయినపల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతలో ప్రజలే కీలకం


పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి

సూర్యాపేట అర్బన్ : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా గురువారం 28వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వార్డులో డ్రెయినేజీ సమస్యలు, చెత్త తరలింపులో జాప్యం, వీధి దీపాల సమస్యలను ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను విన్న కమిషనర్ వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, వార్డు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

సూర్యాపేట : ప్రముఖ సినీ హీరో అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలను గురువారం సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి. నరేందర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్ చేతుల మీదుగా ఆస్పత్రిలోని రోగుల బంధువులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అక్కినేని అభిమానులతో పాటు మెగాస్టార్, పవర్ స్టార్ అభిమానులు మర్రి రాజశేఖర్, ఎలుగూరి రాంబాబు గౌడ్, నాగరాజు, సూరి, మాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో వర్షం


తొండ గ్రామంలో పత్తి చేలల్లో నిలిచిన నీళ్లు

తిరుమలగిరి: తిరుమలగిరి మండలంలో బుధవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వర్షం వల్ల పత్తి చేలలో పెద్ద ఎత్తున వరద నీరు నిలిచింది. దీంతో తమ పత్తి పంటలు ఎర్రబారి, తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, ఈ వర్షానికి గ్రామాలలోని వీధులు బురదమయంగా మారాయి. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

మల్లు స్వరాజ్యం స్మారక భవనం పనుల పరిశీలన

అర్వపల్లి : అర్వపల్లిలో నిర్మిస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం స్మారక భవన నిర్మాణ పనులను సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి గురువారం పరిశీలించి మాట్లాడారు. స్లాబ్ వరకు భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, సీనియర్ నాయకుడు వజ్జె వీరయ్య యాదవ్, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, శిగ వెంకన్న, ఎల్లంల అవిలయ్య, పగిడిమర్రి శేఖర్, అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నూతనకల్ : ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మిర్యాల గ్రామానికి చెందిన వేల్పుల మౌనికకు సీఎం సహాయ నిధి చెక్కును తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపెల్లి వీరన్న, వేల్పుల వెంకటమల్లు, ఇరుగు కిరణ్, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

సమాజంలో పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం కోసం తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మాచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మంద భాస్కర్ కుమార్తె ఉమారాణి ఎంబీబీఎస్ పీజీలో సీటు సాధించడంతో ఖర్చుల నిమిత్తం రూ. 25వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కుకుట్ల మహేష్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతుండగా సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు పార్టీ ఆపదలో అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మహేష్‌కు రూ. 25వేల ఆర్థికసహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, తొట్ల లింగయ్య, సామ దామోదర్‌రెడ్డి, తొట్ల అచ్చయ్య, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర ఉప్పల్‌రెడ్డి, ముండ్ల సంజీవ, అలీపురపు శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పుల పరమేష్, దాసరి వీరయ్య, జటంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్‌లో ఖాళీగా సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.చంద్రబాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మోడల్‌స్కూల్‌లో 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, సీఈసీ గ్రూపులల్లో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని, అర్హులైన విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో ఈనెల 31లోపు స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పశువైద్యశాలల్లో ఖనిజ లవణ మిశ్రమం

● జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు


ఖనిజ మిశ్రమ లవణాన్ని పరిశీలిస్తున్న జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు

కోదాడరూరల్ : అన్ని పశువైద్యశాలల్లో పశుపోషకులకు ఖనిజ మిశ్రమ లవణాన్ని అందజేయనున్నట్లు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలను తనిఖీ చేసి ఖనిజ మిశ్రమ లవణాన్ని పరిశీలించి మాట్లాడారు. కోదాడ పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన పశు ఔషధ బ్యాంకు ద్వారా పశుపోషకులకు కేజీ రూ.350 ఉండే ఖనిజ మిశ్రమాన్ని రూ.50కే అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విధానాన్ని తెలుసుకున్న కలెక్టర్ జిల్లాలోని అన్ని పశువైద్యశాలలో ఈ మిశ్రమాన్ని అందజేసేందుకు రూ.5 లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం కోదాడ పశు ఔషధబ్యాంకుకు రూ.4వేల విలువ చేసే పలు రకాల మందులను విరాళంగా అందజేశారు. నియోజకవర్గానికి కేటాయించిన సంచార పశువైద్యశాల పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డెరెక్టర్ డాక్టర్ పెంటయ్య, సిబ్బంది, పాల్గొన్నారు.

మండపాల వద్ద తనిఖీ


తనిఖీలు చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది

సూర్యాపేటటౌన్ : గణేశుడి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన మండపాల వద్ద జిల్లా డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు మెరుగైన రక్షణ కల్పించడంలో భాగంగా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

వన మహోత్సవం విజయవంతం చేయాలి

● కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

భానుపురి : అన్ని శాఖలు సమన్వయంతో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీఓలు, ఏపీఓలు, ఫారెస్ట్ ఆఫీసర్లతో వనమహోత్సవంపై నిర్వహించిన వెబ్‌ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి శాఖ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్, గ్రామపంచాయతీ ఎన్నికలు, అంగన్వాడీలలో తాగునీరు, టాయిలెట్స్, పీఎంఈవై పనులపై పలు సూచనలు చేశారు. జిల్లాలో త్వరలో జరగబోవు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్, స్ప్రే ద్వారా శానిటేషన్ చేయించాలని డీపీఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ వీవీ అప్పారావు, డీపీఓ యాదగిరి, సీపీఓ కిషన్, బీసీ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద రాణి, పరిశ్రమల శాఖ అధికారి సీతారాం నాయక్, జిల్లా హార్టికల్చర్ అధికారి నాగయ్య పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలితమే ఉచిత విద్యుత్

చివ్వెంల : అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రజలకు ఉచిత విద్యుత్ సాధ్యమైందని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. బుధవారం చివ్వెంల మండలం కుడకుడ గ్రామ శివారులోని లెనిన్ నగర్‌లో 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా పోరాడి మరణించిన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కారింగుల వెంకన్న, ఎర్ర అఖిల్, గొడ్డలి నర్సయ్య, గులాం హుస్సేన్, అంజయ్య, రాజేష్, ఐతరాజు పద్మ, కలప్న, గౌరమ్మ, అనసూయ, పద్మ, ఎల్లమ్మ, మీనాక్షి, రాధ, రెహమతి, ధనలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులకు నివాళి

నూతనకల్ : విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ 2000 సంవత్సరంలో హైదరాబాద్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పోలీసుల కాల్పుల్లో అమరులైన వీరులకు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో గురువారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, వివిధ గ్రామాల సీపీఎం నాయకులు పాల్గొన్నారు.


అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

గ్రామాల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన

తుంగతుర్తి : స్థానిక ఎన్నికల దృష్ట్యా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శేషు కుమార్ గురువారం ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 వరకు తెలియజేయాలని తెలిపారు. తుది ముసాయిదా ఓటరు జాబితాను సెప్టెంబర్ 2న జిల్లా పంచాయతీ అధికారి ప్రకటిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సందీప్, కార్యదర్శి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కలెక్టర్ ఆదేశానుసారం మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గురువారం ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు జాబితాను పరిశీలించి ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 30వ తేదీలోపు తెలియజేయాలని సూచించారు.

నూతనకల్ : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఓటరు ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సునీత మాట్లాడారు. అభ్యంతరాలు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్ : ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ జానయ్య

నాగారం : నాగారం మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీఓ కె.మారయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితాను విడుదల చేసి మాట్లాడారు. ముసాయిదా ఓటరు జాబితాను అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు తెలిపారు. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీలోపు సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, జీపీ సిబ్బంది మల్లయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటరు జాబితాలను సిద్ధం చేసి ప్రదర్శనకు ఉంచినట్లు ఎంపీడీఓ హసీమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డుల వారీగా ప్రదర్శనకు ఉంచిన ఓటర్ల జాబితాను ప్రజలు పరిశీలించుకోవాలని కోరారు. జాబితాలో ఏవైనా తప్పులు లేదా పొరపాట్లు ఉంటే సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు తెలియజేసి సరిచేయించుకోవాలని సూచించారు.

పెన్‌పహాడ్ : ఓటరు ముసాయిదా జాబితాను మండల పరిషత్ కార్యాలయంతోపాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గురువారం ప్రదర్శించినట్లు ఎంపీడీఓ జానయ్య తెలిపారు. ఈ నెల 30న మండల పరిషత్ కార్యాలయంతోపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి అభ్యంతరాలు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సంపత్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంతోపాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలను గురువారం విడుదల చేశారు. ఈ జాబితాలను ప్రజల సమాచారం కోసం నోటీసు బోర్డులపై ఉంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టి. గోపి, సూపరింటెండెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎంఏవై సర్వే పరిశీలన

అర్వపల్లి : ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకం కింద జరుగుతున్న సర్వేను జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి గురువారం తిమ్మాపురంలో పరిశీలించారు. ఎల్–1 జాబితాలో ఉన్న ఇళ్ల సర్వే జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టి.గోపి, పంచాయతీ కార్యదర్శి గజవెల్లి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య పాల్గొన్నారు.


తిమ్మాపురంలో ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న డీపీఓ

యూరియా అందించాలి

తుంగతుర్తి : రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి రైతు సేవా సహకార సంఘం సీఈఓ యాదగిరికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దొంగరి శ్రీనివాస్, గాజుల యాదగిరి, గుండగాని దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల పరిరక్షణ దినోత్సవం

చివ్వెంల : వికలాంగులకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం దురాజ్‌పల్లి గ్రామంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో గోల్కొండ, దేశంలో ఎర్రకోటపై వికలాంగులు జాతీయ జెండాను ఆవిష్కరించే రోజు వస్తుందన్నారు. దేశం, రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలపై బీవీహెచ్‌పీఎస్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి, పేర్ల సోమయ్య, కొండ సైదులు, కోమటిరెడ్డి రామక్రిష్ణారెడ్డి, పైడి వీరమ్మ, రుక్సానా పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూర్ (ఎస్) : నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌డీసీసీబీ నూతనకల్ బ్రాంచ్ మేనేజర్ యాదగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులకు వివిధ రకాల రుణాల సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, సీఈఓ లక్ష్మారెడ్డి, రైతులు గిలకత్తుల మల్లయ్య, చిత్తలూరు మల్లయ్య, గునగంటి వెంకనర్సు, గిలకత్తుల లింగయ్య, జంపాల అంజయ్య, కోడూరు వెంకన్న, జానయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

ఆత్మకూర్(ఎస్) : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 7న నిర్వహించనున్న ప్రభుత్వ రంగ కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు, కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు నర్సక్క పిలుపునిచ్చారు. గురువారం కేజీబీవీలో రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుగుణక్క, వెంకటమ్మ, పద్మ, గునగంటి సంధ్య, తాడిచర్ల గీత, జంపాల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని వాసవి ఎరువుల దుకాణాన్ని గురువారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈపాస్‌లో యూరియా స్టాక్ 11 బస్తాల వ్యత్యాసం వచ్చినట్లు తెలిపారు. స్టాక్ సేల్స్ నోటీసు జారీ చేశామని, పూర్తి నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సీఐ ఎం.దశరథ, వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుడిసె కిరణ్ తండ్రి గుడిసె రామచంద్రు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సామేల్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రామచంద్రు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మధుకర్ రెడ్డి, వేల్పుల రమేష్, ఏఎంసీ డైరెక్టర్ బైరబోయిన సైదులు, మాజీ జెడ్పీటీసీ కె. అవిలయ్య, బైరబోయిన మహరాజు, జెట్టి కరుణాకర్, సంపత్ పాల్గొన్నారు.